క్లుప్తంగా

విద్యార్థినికి సీఎల్‌బీ బహుమతి ప్రదానం

సూర్యాపేటటౌన్ : గత నెలలో నిర్వహించిన చుక్కా లక్ష్మీబాయమ్మ(సీఎల్‌బీ) సైన్స్ టాలెంట్ టెస్ట్‌లో జిల్లా కేంద్రంలోని న్యూ మిలీనియం పాఠశాలకు చెందిన విద్యార్థిని ఎం.నందిని రాష్ట్ర స్థాయిలో 8వ ర్యాంకు సాధించింది. కాగా శనివారం రాత్రి ఉస్మానియా యూనివర్సిటీలో నిర్వహించిన అవార్డ్స్ ఫంక్షన్‌లో సీఎల్‌బీ నిర్వాహకులు విద్యార్థిని నందినికి సర్టిఫికెట్, మెమోంటో అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థినిని పాఠశాల కరస్పాండెంట్ బాల్తు లక్ష్మీశ్రీనివాస్ అభినందించారు.

రోడ్డు సౌకర్యం కల్పించాలి



మంత్రి వెంకట్‌రెడ్డి పీఏ సైదులుకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

అర్వపల్లి : బొల్లంపల్లి గ్రామానికి బీటీ రోడ్డు సౌకర్యం కల్పించాలని కోరుతూ ఆదివారం ఆ గ్రామ కోమటిరెడ్డి యువసేన నాయకులు హైదరాబాద్‌లో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితోపాటు పీఏ సైదులుకు వినతిపత్రాలు అందజేశారు. త్వరలోనే రోడ్డు సమస్యను పరిష్కరిస్తానని మంత్రి హామీ ఇచ్చారని యువసేన నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోమటిరెడ్డి యువసేన నియోజకవర్గ నాయకులు కేసాని రాహుల్, వెంకటేష్, జహంగీర్, నిషాంత్, నితిన్ తదితరులు పాల్గొన్నారు.

డీఈఈపై చర్యలు తీసుకోవాలని వినతి

అర్వపల్లి : నాగారం మండలంలో జర్నలిస్టులను దూషించి వారిపై దాడులకు ప్రేరేపించిన డీఈఈ పిచ్చయ్యపై చర్య తీసుకోవాలని కోరుతూ అర్వపల్లిలో ఆదివారం స్థానిక జర్నలిస్టులు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం వారు మాట్లాడారు. జర్నలిస్టులను దూషించిన అధికారిపై వెంటనే పోలీస్ కేసు నమోదు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ పత్రికల జర్నలిస్టులు పాల్గొన్నారు.

బీసీ కులాల సమితి జిల్లా అధ్యక్షుడిగా నవీన్‌కుమార్



తిరుమలగిరి : బీసీ ఫెడరేషన్ కులాల సమితి జిల్లా అధ్యక్షుడిగా తిరుమలగిరి మండల కేంద్రానికి చెందిన ఎల్సోజు నవీన్‌కుమార్‌ను నియమించినట్లు ఆ సంఘం రాష్ట్ర కోశాధికారి పసుపులేటి కరుణాకర్ ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడారు. బడుగు, బలహీన వర్గాల కోసం, బీసీల సంక్షేమం కోసం నిరంతరం ప్రజలతో ఉంటూ ప్రజా సమస్యలపై పోరాటం చేస్తానని తెలిపారు. తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర అధ్యక్షుడు దుర్గారావు, ప్రధాన కార్యదర్శి యుగేందర్, కోశాధికారి కరుణాకర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

సీసీ కెమెరాలు కాదు.. పౌష్టికాహారం కావాలి

దురాజ్‌పల్లి : అంగన్‌వాడీ కేంద్రాల్లో సీసీ కెమెరాలు పెట్టాలని సీఎం రేవంత్ రెడ్డి అనడం సబబు కాదని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు ఒక ఆదివారం ప్రకటనలో తెలిపారు. ఈ కేంద్రాల ద్వారా పౌష్టికాహారం అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

సమస్యలు పరిష్కరించాలి



మాట్లాడుతున్న కోట గోపి

మద్దిరాల : ధరణిలో పెండింగ్ భూ సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కోట గోపి డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం చెప్పినట్లుగా ఈ నెల 9వ తేదీలోపు పెండింగ్ భూ సమస్యలను పరిష్కరించాలని అన్నారు. పెండింగ్ భూ సమస్యలను పరిష్కించాలని కోరుతూ 6న తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీపీఎం ఆధ్వర్యంలో నిరసన తెలుపనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల కార్యదర్శి కల్లెపల్లి భాస్కర్, దీకొండ ఉపేందర్, రంగయ్య, చిదిరాల నారాయణ, వుల్లోజు రామూర్తి, ఉబ్బని వీరయ్య పాల్గొన్నారు.

బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో శాంతియాత్ర

కోదాడరూరల్ : త్రిమూర్తిశివ 88వ జయంతి సందర్భంగా పట్టణంలో బ్రహ్మకుమారీ ఈశ్వరయ్య విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో ఆదివారం శాంతియాత్ర నిర్వహించారు. ఈ యాత్రను కోదాడ మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నం బాబు, గుండపనేని నాగేశ్వరరావు ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడారు. సర్వజనుల సుఖశాంతుల కోసం శాంతియాత్రను నిర్వహించడం అభినందనీయమన్నారు. విద్యార్థులకు సమాజంలో వస్తున్న మార్పులపై అవగాహన కలిగిస్తూ శాంతమార్గంలో నడిపించే విధంగా బోధనలు సాగాలన్నారు. కార్యక్రమంలో బ్రహ్మకుమారీస్ సెంటర్ టీచర్ లక్ష్మి, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దాం



తిరుమలగిరిలో చిన్నారికి పోలియో చుక్కలు వేస్తున్న ఎమ్మెల్యే మందుల సామేల్



సూర్యాపేట : చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ



అర్వపల్లి : కుంచమర్తిలో పోలియో చుక్కలు వేస్తున్న ఎంపీపీ మన్నె రేణుక, సీహెచ్‌ఓ చరణ్

తిరుమలగిరి : 0–5 సంవత్సరాల పిల్లలందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని, పోలియో రహిత సమాజాన్ని నిర్మించడానికి అందరూ సహకరించాలని తుంగతుర్తి శాసన సభ్యుడు మందుల సామేల్ అన్నారు. ఆదివారం తిరుమలగిరిలో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పోలియో చుక్కల కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 5 సంవత్సరాలలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారిని మల్లెల వందన, సీహెచ్‌ఓ బిచ్చునాయక్, కౌన్సిలర్లు నరేష్, బత్తుల శ్రీను, సుంకరి జనార్దన్, పేరాల వీరేష్, రాము గౌడ్, సోమేష్, తిరుమని యాదగిరి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

సూర్యాపేట : చక్కని జీవితానికి రెండు పోలియో చుక్కలు ఎంతో ముఖ్యమని మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ అన్నారు. ఆదివారం పట్టణంలోని 9వ వార్డు అంగన్‌వాడీ కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో గుండగాని నాగభూషణం, అంగన్‌వాడీ టీచర్ జానకమ్మ, వైద్య సిబ్బంది, ఏఎన్‌ఎం, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి : పోలియో రహిత సమాజం కోసం ప్రతిఒక్కరూ పాటు పడాలని ఎంపీపీ మన్నె రేణుక లక్ష్మీనర్సయ్యయాదవ్ కోరారు. ఆదివారం కుంచమర్తిలో పల్స్‌పోలియో చుక్కలు వేసే కార్యక్రమాన్ని ప్రారంభించారు. అలాగే జాజిరెడ్డిగూడెంలో మండల వైద్యాధికారి డాక్టర్ మణిదీప్ చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. అన్ని గ్రామాల్లో పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో సీహెచ్‌ఓ ఎల్. చరణ్, కుంభం వీరయ్య, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



చివ్వెంలలో చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తున్న మండల వైద్యాధికారి

తుంగతుర్తి : చిన్నారుల నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు వేయించాలని ఎంపీపీ గుండగాని కవితరాములుగౌడ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, డాక్టర్‌లు నిర్మల్‌కుమార్, లింగమూర్తి, ఏఎన్ఎం భారతి, హెల్త్ అసిస్టెంట్లు సోమన్న, యాదగిరి, అంగన్‌వాడీ టీచర్లు శ్రీదేవి, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నిండు జీవితానికి రెండు చుక్కలు

మద్దిరాల : చిన్నారుల నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు తప్పనిసరి అని ఎంపీటీసీ మార్త అనిత కృష్ణమూర్తి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఆత్మకూర్(ఎస్) : పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఆదివారం వైద్య సిబ్బంది మండల వ్యాప్తంగా నిర్వహించారు. పల్లె దవాఖానాలతో పాటు గ్రామ పంచాయతీ కార్యాలయల్లో కేంద్రాలను ఏర్పాటు చేసి చిన్న పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. మండల వ్యాప్తంగా 4035 మంది చిన్నారులకు గానూ 2698 మందికి పోలయో చుక్కలు వేసినట్లు మండల ఇన్‌చార్జ్ వైద్యాధికారి మౌనిక తెలిపారు.

నాగారం : పోలియో రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎంపీపీ కూరం మణివెంకన్న అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. 0–5 సంవత్సరాలలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించాలన్నారు. శాంతినగర్‌లో ఎంపీడీఓ శోభారాణి, డి.కొత్తపల్లిలో డీటీ షాహిన్‌బేగం, ఫణిగిరిలో ఎంపీఓ ధార శ్రీనివాస్ పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారులు హర్షవర్ధన్, నాజియా, వైద్య సిబ్బంది ప్రవీణ్‌రెడ్డి, వినోద, రామచంద్రయ్య, యాదగిరి, కళమ్మ, ఆశాలు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

చివ్వెంల : నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు వేయించాలని మండల వైద్యాధికారి భవాని కోరారు. ఆదివారం మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించి మాట్లాడారు. 0–5 సంవత్సరాలలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేయించాలన్నారు. మొదటి రోజు 3,123 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేసినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్ వైజర్ శిరో మణి, సీహెచ్‌ఓ యాదగిరి, ఎంపీఓ, టి.గోపి, ఏఎస్‌ఎంలు, ఆశా వర్కలు, అంగన్‌వాడీ టీచరు పాల్గొన్నారు.

నూతనకల్ : పోలియో రహిత సమాజానికి కృషి చేయాలని ఎంపీపీ భూరెడ్డి కళావతిసంజీవరెడ్డి, డిప్యూటీ డీఎంహెచ్‌ఓ గాజుల చంద్రశేఖర్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోపాటు వివిధ గ్రామాల్లో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి కీసర అక్షితారెడ్డి, వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



నాగారంలో చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తున్న ఎంపీపీ కూరం మణి



తుంగతుర్తిలో పిల్లలకు పోలియో చుక్కలు వేస్తున్న ఎంపీపీ కవిత



మద్దిరాలలో పోలియో చుక్కలు వేస్తున్న ఎంపీటీసీ మార్త అనిత



నూతనకల్‌లో పోలియో చుక్కల పంపిణీని ప్రారంభిస్తున్న వైద్యాధికారులు

బాలభవన్ విద్యార్థులకు అభినందనలు

సూర్యాపేటటౌన్ : డ్రీమ్ వర్క్స్ ఆర్ట్ గ్యాలరీ డైరెక్టర్ రమేష్ ఈ నెల 2న గుంటూరులో ఏర్పాటు చేసిన వన్‌డే ఆర్ట్ ఫెస్ట్ పోటీల్లో జిల్లా కేంద్రంలోని బాలభవన్ విద్యార్థులు గోల్డ్‌మెడల్, సిల్వర్ మెడల్స్ సాధించారు. ప్రతిభ కనబరిచిన వి ద్యార్థులు అభిషేక్ వర్మ, సభాఖానం, అమీన్, అక్షర, మహేష్, శశాంక్, జషికలను ఆదివారం బాలభవన్‌లో అభినందించారు. ఈ సందర్భంగా కళా కారుడు బుర్రి వెంకటేశ్వర్లు మాట్లాడారు. ప్రతి ఒక్కరూ బాల్య దశ నుంచే కళల్ని నేర్చుకొని భారతీ య సంస్కృతి సంప్రదాయాలను ముందుకు తీసుకెళ్లాలన్నారు. అలాగే డ్రాయింగ్ మాస్టర్ ఎల్లయ్య ను సన్మానించారు. కార్యక్రమంలో బాలభవన్ సూపరింటెండెంట్ రాధాకృష్ణరెడ్డి, సిబ్బంది సత్యనారాయణసింగ్, అనిల్, సాయి, వీరునాయుడు తదితరులు పాల్గొన్నారు.

మూడు ఉద్యోగాలకు ఎంపిక



సంధ్యను సన్మానిస్తున్న సంఘం సభ్యులు

నాగారం : రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన గురుకుల ఫలితాల్లో ఫణిగిరి గ్రామానికి చెందిన బోడ సంధ్య పీజీటీ, టీజీటీ, జూనియర్ లెక్చరర్ (జేఎల్) ఉద్యోగాలకు ఎంపికైంది. ఈ సందర్భంగా ఫణిగిరిలోని సీఎస్ఐ చర్చి ఆధ్వర్యంలో పాస్టర్ జి.రత్నాకర్, సంఘం సభ్యులు ఆమెను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీఎస్ఐ చర్చి సభ్యులు సంగెం యాదమ్మ, ఏరు గీత, యాట దీక్షిత, చిలుకూరి కృప, బూర్గుల లావణ్య, సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బూర నర్సయ్యగౌడ్‌కు ఎంపీ టికెట్ కేటాయించడంపై హర్షం

తుంగతుర్తి : బీజేపీ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థిగా బీసీ సామాజిక వర్గానికి చెందిన మాజీ ఎంపీ డాక్టర్ బూర నర్సయ్యగౌడ్‌ను ప్రకటించడం హర్షణీయమని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లేపాక సాయిబాబు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. నరేంద్ర మోదీ మూడోసారి ప్రధాని కావాలంటే బూర నర్సయ్య గౌడ్‌ను గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఆయనతోపాటు బీజేపీ మండల శాఖ అధ్యక్షుడు గాజుల మహేందర్, ఉప్పుల లింగయ్య, అంబటి రమేష్, కత్తుల నరేష్, నాగరాజు, నవీన్ తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్‌తోనే రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి

చివ్వెంల : కాంగ్రెస్‌తోనే రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు. ఆదివారం బీబీగూడెం గ్రామంలోని సుగుణ స్మార్ట్ సిటీ కాలనీలో మిషన్ భగీరథ నీటిని విడుదల చేసి మాట్లాడారు. ఇప్పటికే నాలుగు గ్యారంటీలు అమలు చేశామని, మిగతా రెండు గ్యారంటీల అమలుకు సీఎం రేవంత్ రెడ్డి ప్రణాళిక రూపొందిస్తున్నారని తెలిపారు. ప్రస్తుతం వేసవిని దృష్టిలో పెట్టుకుని అధికారులు తాగునీటి సమస్య లేకుండా చూడాలని కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో మిషన్ భగీరథ నీటి సరఫరా పట్ల అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొప్పుల వేణారెడ్డి, దామిడి రమేష్ రెడ్డి, తేజేష్ కుమార్, వేములపల్లి రాజేష్, ఇండ్ల ధనమూర్తి, జూలకంటి జీవన్ రెడ్డి పాల్గొన్నారు.

మాజీ మంత్రి పరామర్శ

ఆత్మకూర్(ఎస్) : ఇటీవల ఇసుక ట్రాక్టర్‌లను పట్టించారనే నెపంతో దాడిచేయగా గాయపడిన గొట్టిముక్కుల మల్లారెడ్డిని ఆదివారం మండల పరిధిలోని ఏపూరులో మాజీ మంత్రి దామోదర్‌రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. పార్టీ కార్యకర్తలకు కాంగ్రెస్ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కొప్పుల వేణారెడ్డి, వీరన్ననాయక్, దిలీప్‌రెడ్డి, పచ్చిపాల వెంకన్న, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.



చివ్వెంల : బీబీగూడెంలో మిషన్ భగీరథ నీటిని ప్రారంభిస్తున్న మాజీ మంత్రి ఆర్డీఆర్



మల్లారెడ్డిని పరామర్శిస్తున్న దామోదర్ రెడ్డి

అవినీతిపై యువత పోరాటం చేయాలి

దురాజ్‌పల్లి : అవినీతి, అక్రమాలపై యువత పోరాటం చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా మాజీ నాయకుడు బొమ్మగాని శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో ఏఐవైఎఫ్ (అఖిల భారత యువజన సమైక్య)2024 నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. యువత స్వయం కృషితో ఎదిగి సమాజాభివృద్ధిలో భాగస్వాములు కావాలని అన్నారు. దేశంలో రాజ్యాంగ పరిరక్షణకు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, ఏఐటీయూసీ జిల్లా నాయకుడు నీలా శ్రీనివాస్, అఖిల భారత యువజన సమైక్య పట్టణ అధ్యక్షుడు బూర సైదులు, కార్యదర్శి ఎడవెల్లి శ్రీకాంత్, కోశాధికారి తాళ్ల సైదులు, సురేష్, కామేష్, హరి, శ్రీకాంత్, నాగరాజు, శేఖర్, వాడపల్లి గోపి, తాళ్ల రవి, కూకుంట్ల సైదులు, తదితరులు పాల్గొన్నారు.



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

వృద్ధాశ్రమంలో అన్నదానం

మునగాల : మండల పరిధిలోని ముకుందాపురం శివారులో గల ఇందిర అనాథ వృద్ధాశ్రమంలో ఆదివారం మండలంలోని నర్సింహాపురం గ్రామానికి చెందిన సామాజిక ఉద్యమకారుడు డా.వేమూరి సత్యనారాయణ – రమాదేవి దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా వృద్ధులకు, మానసిక దివ్యాంగులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పండ్లు పంపిణీ చేశారు.

ఆలయానికి గంట బహూకరణ



ఆలయంలో గంట ఏర్పాటు చేస్తున్న దాతలు

అర్వపల్లి : జాజిరెడ్డిగూడేనికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు కుంభం శ్రీనివాస్–అనిత దంపతులు ఆదివారం అర్వపల్లిలోని శ్రీయోగానంద లక్ష్మీనర్సింహస్వామి ఆలయానికి ఏడున్నర కిలోల కంచు గంటను బహూకరించారు. ఈ గంటను ఆలయం ఎదుట బిగించగా ఉత్సవ కమిటీ చైర్మన్ అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్త రత్నం లక్ష్మాజీ, మాజీ సర్పంచ్‌లు పాలెల్లి సురేష్, జీడి వీరస్వామి, నాయకులు బైరబోయిన మహరాజు, బొల్లం బాలరాజు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక

చివ్వెంల : చివ్వెంల మండల పరిధిలోని వల్లభాపురం గ్రామానికి చెందిన పలువురు బీఆర్ఎస్ కార్యకర్తలు ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి డీసీసీ ప్రధాన కార్యదర్శి మొగదాల లక్ష్మణ్‌గౌడ్ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ జీడిమెట్ల నాగలక్ష్మి, జీడిమెట్ల లక్ష్మయ్య, కుంభం వెంకన్న, దోనేటి పిచ్చయ్య, కుంభం సతీష్, యాట క్రిష్ణ, యాట రమేష్, మధు, తూముల రాజు, సైదులు, టీకం తదితరులు పాల్గొన్నారు.



పార్టీలో చేరుతున్న నాయకులు

అర్హులందరికీ ఉచిత విద్యుత్ అందజేస్తాం



తిరుమలగిరి : మాలిపురంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మందుల సామేల్



అర్వపల్లి : పర్సాయపల్లిలో జీరో బిల్లు అందజేస్తున్న మాజీ జెడ్పీటీసీ

తిరుమలగిరి : అర్హులందరికీ 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తామని తుంగతుర్తి శాసన సభ్యుడు మందుల సామేల్ తెలిపారు. ఆదివారం తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని మాలిపురంలో విద్యుత్ శాఖ అధికారులతో కలిసి వినియోగదారులకు జీరో విద్యుత్ బిల్లు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేసి తీరుతామన్నారు. త్వరలోనే రేషన్ కార్డులు కూడా జారీ చేస్తామని తెలిపారు. ఇప్పటికే ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.10 లక్షలకు పెంచామని, ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించామన్నారు. కొత్తగా రూ.500లకే సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు వై.నరేష్, పట్టణ శాఖ అధ్యక్షుడు పేరాల వీరేష్, పాలకుర్తి రాజయ్య, తిరుమని యాదగిరి, జంపాల భిక్షం, రాపాక సోమేష్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం వచ్చింది

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో 4 గ్యారంటీ పథకాలను అమలు చేసిందని, తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం వచ్చిందని తుంగతుర్తి శాసన సభ్యుడు మందుల సామేల్ అన్నారు. ఆదివారం తిరుమలగిరిలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే 4 గ్యారంటీలను పూర్తి చేసిందని తెలిపారు. ఈ నెల 11న ఒక్కో నియోజకవర్గంలో 3500 మందికి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఒక్కొక్కరికీ ఈ పథకం కింద రూ.5 లక్షలు వస్తాయని అన్నారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఏ ఒక్కరికి ఇల్లు ఇవ్వలేదని విమర్శించారు. ఈ సమావేశంలో పార్టీ మండల అధ్యక్షుడు వై.నరేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాలకుర్తి రాజయ్య, సుంకరి జనార్దన్, పేరాల వీరేష్, జమ్మిలాల్, బత్తుల శ్రీను, వెంకన్న, రాము గౌడ్, సుధాకర్, రాపాక సోమేష్ తదితరులు పాల్గొన్నారు.



నాగారం : ఫణిగిరిలో జీరో విద్యుత్ బిల్లును అందజేస్తున్న విద్యుత్ ఏఈఈ

ఎమ్మెల్యే మందుల సామేల్‌కు వినతి

రేషన్ డీలర్లకు నెలకు రూ.5 వేల వేతనంతో పాటు కమీషన్ పెంచుతామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిందని, హామీని వెంటనే అమలు చేయాలని తుంగతుర్తి నియోజకవర్గ రేషన్ డీలర్ల సంఘం నాయకులు ఆదివారం ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో తుంగతుర్తి అధ్యక్షుడు ఓర్సు వెంకన్న, తిరుమలగిరి అధ్యక్షుడు దేవచిత్తం, నాగారం అధ్యక్షుడు పాశం సరస్వతి మధుసూదన్‌రెడ్డి, అర్వపల్లి అధ్యక్షుడు తండ అరుణ భద్రాది, మద్దిరాల అధ్యక్షుడు తాళ్లపల్లి సంధ్యమల్లేష్, నూతనకల్ అధ్యక్షుడు కాసోజు శంకర్ పాల్గొన్నారు.

అర్వపల్లి : గృహజ్యోతి పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మాజీ జెడ్పీటీసీ కొరపిడత అవిలయ్య కోరారు. గృహజ్యోతి పథకం కింద అర్హులైన వినియోగదారులకు మండల పరిధిలోని పర్సాయపల్లి గ్రామంలో ఆదివారం జీరో బిల్లులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ లైన్‌మెన్ సతీష్‌రెడ్డి, నాయకులు దండ వీరారెడ్డి, షేక్ యాకూబ్, కొరపిడత పద్మఅవిలయ్య, పాలసొసైటీ చైర్మన్ బొడ్డు చెన్నయ్య, పుప్పాల శ్రీకాంత్, బిక్కినేటి సైదులు, పూజారి అంజయ్య, పి. లింగయ్య, బొడ్డు రమేష్, కె. నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

'గృహజ్యోతి'ని సద్వినియోగం చేసుకోవాలి

నాగారం : రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న గృహజ్యోతి పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నాగారం మండల విద్యుత్ ఏఈఈ ఎస్.మహేంద్ర కుమార్ అన్నారు. ఆదివారం ఫణిగిరి గ్రామంలో విద్యుత్ వినిగయోదారులకు జీరో బిల్లును అందజేసి మాట్లాడారు. మండలంలో ఇప్పటి వరకు గృహజ్యోతి పథకం కింద 3,602 మంది లబ్ధిదారులను గుర్తించినట్లు తెలిపారు. 200 యూనిట్ ఉచిత విద్యుత్ పథకం వినియోగదారులకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సబ్‌ఇంజనీర్ నజీర్, ఫోర్‌మెన్ కృష్ణరావు, లైన్‌ఇన్‌స్పెక్టర్లు రమేష్, వెంకటేశ్వర్లు, లైన్‌మెన్లు సమ్మయ్య, వీరభద్రం, సాగర్, వెంకట్‌రెడ్డి, జేఎల్‌ఎంలు విజయ్, శ్రీను, సత్తిరెడ్డి, కృష్ణ, అంజయ్య, బిల్లింగ్ సిబ్బంది నాగరాజు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

గృహజ్యోతి అమలుపై హర్షం..

రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీలలో భాగంగా గృహజ్యోతి పథకాన్ని అమలు చేసి, వినియోగదారులకు ఉచితంగా 200 యూనిట్లు విద్యుత్‌ను అందించడం హర్షణీయమని నాగారం మండల కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పసుపులేటి వెంకట్‌రెడ్డి అన్నారు. ఆదివారం మాచిరెడ్డిపల్లిలో వినియోగదారులకు జీరో బిల్లులను అందజేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జూనియర్ లైన్‌మెన్ శ్రీను, కాంగ్రెస్ నాయకులు శీల లింగమల్లు, వడ్డే యాదగిరి, రవీందర్, నాతి శీను, సామిరెడ్డి, మధు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ



నాగారం : మాచిరెడ్డిపల్లిలో చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే కిషోర్



మృతురాలికి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే

నాగారం : మండల పరిధిలోని మాచిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు మట్టగజం అవిలయ్య ఇటీవల విద్యుదాఘాతానికి గురై మృతి చెందాడు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ ఆదివారం మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కూరం మణివెంకన్న, బీఆర్ఎస్ నాయకులు యారాల రాంరెడ్డి, ఈరేటి అంజయ్య, ఈదుల కిరణ్, చిల్లర చంద్రమౌళి, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండలం కోడూరుకు చెందిన ఆశా కార్యకర్త గంట యల్లమ్మ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందింది. దీంతో ఆదివారం మృతిరాలి కుటుంబ సభ్యులను తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ పరామర్శించారు. ఆమె చిత్రపటానికి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గుండగాని సోమేష్‌గౌడ్, ఎంపీపీ మన్నె రేణుక లక్ష్మీనర్సయ్యయాదవ్, గంట యల్లయ్య, పార్టీ నాయకులు, తదితరులు ఉన్నారు.

సూర్యక్షేత్రంలో ప్రత్యేక పూజలు

అర్వపల్లి : తిమ్మాపురంలోని సూర్యనారాయణస్వామి క్షేత్రంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారుజామున ఉషాపద్మిని ఛాయసమేత సూర్యనారాయణస్వామిని ప్రత్యేకంగా అలంకరించి అభిషేకాలు జరిపారు. యజ్ఞశాలలో మహాసౌర హోమం నిర్వహించారు. అలాగే క్షేత్ర ఆవరణలోని కార్యసిద్ధి వీరహనుమాన్, శ్రీరామకోటి స్థూపాలను కూడా భక్తులు దర్శించుకున్నారు. కార్యక్రమంలో క్షేత్ర వ్యవస్థాపకుడు, సౌర ఆరాధకుడు కాకులారపు జనార్దన్‌స్వామి, గణపురం నరేష్, అర్చకులు మిర్యాల రామశర్మ, వేణుగోపాలశర్మ పాల్గొన్నారు.



పూజలు చేస్తున్న భక్తులు